# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th HAPPY ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 1 సంచిక : 17 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 5 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :1 ISSUE : 17 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGLE MON 5 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## పరిస్థితిలో ఏమాత్రం మార్పు

# రావడంలేదు

**ఏపీలో ముఠాల పాలన కనిపిస్తోందన్న జగన్**

**నంద్యాల జిల్లాలో నిన్న జరిగిన ఘటన, ఎన్టీఆర్ జిల్లా ఘటనే నిదర్శనమని వెల్లడి**

**బాధితులకు అండగా ఉంటామని స్పష్టీకరణ**



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధ్యక్షుడు జగన్ కూటమి ప్రభుత్వంపై మరోసారి ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య ప్రభుత్వం స్థానంలో ముఠాల పాలన కనిపిస్తోందని విమర్శించారు. ఈ రెండు నెలల కాలంలో ఏపీ అంటేనే రాజకీయ హింసకు మారుపేరుగా మారిపోయిందని తెలిపారు. పరిస్థితిలో ఏమాత్రం మార్పు రావడంలేదని... ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతో జరిగే ఘటనలు, అధికారంలో తమ పార్టీ ఉందనే ధీమాతో చేస్తున్న దాడులు, రాజకీయ ప్రేరేపిత దుశ్చర్యలు రాష్ట్రంలో ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయని జగన్ ఆరోపించారు. నంద్యాల జిల్లాలో నిన్న రాత్రి జరిగిన హత్య, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన దాడి ఘటన వీటికి నిదర్శనం అని పేర్కొన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో చంద్రబాబు విఫలమయ్యారు. అందుకే తమను ఎవరూ ప్రశ్నించకూడదని, రోడ్డుపైకి రాకూడదని... ప్రజలను, వైసీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడానికి ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ఈ దారుణాల్లో బాధితులుగా ఉన్నవారికి అండగా ఉంటాం, మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## సీనియర్ సిటిజన్ల దర్శనంపై వచ్చే పుకార్లను నమ్మవద్దు



**తిరుమలలో వృద్ధులకు దర్శనంపై తప్పుడు ప్రచారం జరుగుతోందన్న టీటీడీ**

**ప్రతి రోజూ 1000 మంది వృద్ధులు, దివ్యాంగులకు దర్శనం కల్పిస్తామని వెల్లడి**

**మూడు నెలల ముందే, ప్రతి నెల 23వ తేదీన కోటా విడుదల చేస్తామని స్పష్టీకరణ**

పెన్ పవర్ డెస్క్: తిరుమలలో సీనియర్ సిటిజన్లకు శ్రీవారి దర్శనంపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విజ్ఞప్తి చేసింది. రోజూ వెయ్యి మంది

వివరాలు 2లో..

## 2029లోనూ మేమే వస్తాం... మీరు అక్కడే ఉంటారు

**విపక్షాలకు అమిత్ షా కౌంటర్**



- ఎన్డీయే సంఖ్యాబలంపై విపక్షాల విమర్శలు
- ఎన్డీయే కూటమి ఐదేళ్లు పూర్తి చేసుకుంటుందని అమిత్ షా స్పష్టీకరణ
- మళ్లీ విపక్షంలో కూర్చునేందుకు సిద్ధంగా ఉండండి అంటూ వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమి గెలుస్తుందని, ఇండియా కూటమి విపక్షంలోనే కూర్చుంటుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. చండీగఢ్ లో మణిమజ్ర 24ఐ7 నీటి సరఫరా ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో అమిత్ షా ప్రసంగిస్తూ... 2029లోనూ మేమే అధికారంలోకి వస్తాం... మీరు మళ్లీ విపక్షంలోనే ఉండడానికి సిద్ధంగా ఉండండి అని వ్యాఖ్యానించారు. గత ఎన్నికలతో పోల్చితే ఇటీవలి ఎన్నికల్లో ఎన్డీయే బలం తగ్గడంపై విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలకు అమిత్ షా పైవిధంగా బదులిచ్చారు. "కొన్ని సీట్లు వచ్చినందుకే గెలిచినట్టు

వివరాలు 2లో..

## తిరుపతి కార్పొరేషన్ లో రూ.3 కోట్ల స్నాక్స్ స్కామ్ జరిగింది



**తిరుపతి కార్పొరేషన్ లో 150 మంది ఉద్యోగులు ఉంటారన్న కిరణ్ రాయల్**

**ఒక స్నాక్స్ ప్యాక్ లో సమోసా, జీడిపప్పులు, బిస్కెట్, మిక్చర్ ఉంటాయని వెల్లడి**

**రూ.3 కోట్లు బిల్లు వేశారని వైసీపీ కార్పొరేటర్లే ఆరోపించారన్న కిరణ్ రాయల్**

పెన్ పవర్ డెస్క్:తిరుపతి నగర పాలక సంస్థలో రూ.3 కోట్ల స్నాక్స్ స్కామ్ జరిగిందని జనసేన నేత కిరణ్ రాయల్ ఆరోపించారు. ఈ కుంభకోణం జరిగినట్టు వైసీపీ కార్పొరే టర్లే నిర్ధారించారని వెల్లడించారు.

వివరాలు 2లో..

## యామినీ కృష్ణమూర్తి ప్రావీణ్యం, అంకితభావం తరతరాలకు స్ఫూర్తిదాయకం

- మొన్న ఢిల్లీలో కన్నుమూసిన ప్రఖ్యాత నాట్యకారిణి యామినీ కృష్ణమూర్తి
- ఆమె ఇక లేరన్న వార్త తెలిసి ఎంతో బాధపడ్డానన్న ప్రధాని మోదీ
- దేశ సాంస్కృతిక యవనికపై చెరగని ముద్రవేశారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:దేశం గర్వించదగ్గ నాట్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి మొన్న సాయంత్రం ఢిల్లీలో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆమె మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. డాక్టర్ యామినీ కృష్ణమూర్తి తుదిశ్వాస విడిచారన్న వార్త తెలిసి ఎంతో బాధపడ్డానని వెల్లడించారు. భారత శాస్త్రీయ నృత్యంలో ఆమె ప్రావీణ్యం, కళపై ఆమెకున్న అంకితభావం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని కీర్తించారు. దేశ సాంస్కృతిక యవనికపై చెరగని ముద్ర వేశారని కొనియాడారు. మన ఘనతర వారసత్వాన్ని మరింత సుసంపన్నం చేయడానికి అవిరళ కృషి చేశారని మోదీ వివరించారు. ఆమె కుటుంబానికి, అభిమానులకు సంతాపం తెలియజేసుకుంటున్నానని పేర్కొన్నారు.

## మార్చి నాటికి బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

- గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని
- తాడికొండలో బేస్ బ్యాండ్ యూనిట్ ప్రారంభం
- 4,500 టవర్ల ద్వారా నాణ్యమైన 4జీ సేవలు అందిస్తామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్: కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జి ల్లాలో పర్యటించారు. తాడికొండలో ఏర్పాటు చేసిన దేశీయ బేస్ బ్యాండ్ యూనిట్ ను స్థాని క ఎమ్మెల్యే శ్రావణ్ తో కలిసి

వివరాలు 2లో..

## వయనాడ్‌లో రెస్క్యూ కొనసాగుతోంది.. తవ్వినకొద్దీ శవాలే



పెన్ పవర్ డెస్క్:కేరళ వయనాడ్ లో రెస్క్యూ ఆపరేషన్లు కొన సాగుతున్నాయి. భారీ వర్షాలకు మెప్పాడి, చూరల్ మల్ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 350 మం దికిపైగా మరణించగా.. మరో 2వందల మంది ఆచూకీ తెలియడం లేదు. అడవిలోని ఓ కొండ గుహలో

వివరాలు 2లో..

## మధ్యప్రదేశ్‌లో విషాదం...

## ఆలయ గోడ కూలి 9 మంది చిన్నారుల సజీవ సమాధి

- షాపూర్‌లోని హర్దౌల్ బాబా ఆలయంలో ఘటన
- చిన్నారులందరూ 15 ఏళ్ల లోపు వారే
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల ఆర్థిక సాయం
- ఇటీవల రేవా జిల్లాలో గోడ కూలి నలుగురు చిన్నారుల మృత్యువాత



పెన్ పవర్ డెస్క్: మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో విషా దం చోటుచేసుకుంది. ఆలయ గోడ కూలిన ఘటనలో 9 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. షాపూర్‌లోని హర్దౌల్ బాబా ఆలయంలో పూజా కార్యక్రమం జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. గాయపడిన చిన్నారులను రక్షించి ఆసుపత్రికి తరలించారు.

వివరాలు 2లో..

## గురు ప్రసన్న బాధ్యతను తీసుకోవడం సీఎం చంద్రబాబు గొప్ప మనస్సుకు నిదర్శనం



వివరాలు 2లో..

- నంద్యాల జిల్లాలో విషాద ఘటన
- మట్టి మిద్దె కూలి నలుగురి దుర్మరణం
- అనాథగా మారిన గురు ప్రసన్న అనే బాలిక
- రూ.10 లక్షల సాయం ప్రకటించిన చంద్రబాబు
- బాలిక సంరక్షణ బాధ్యతను తీసుకున్న వైనం

## వాయనాడ్ బాధితులకు రూ.1 కోటి విరాళం ప్రకటించిన చిరంజీవి, రామ్ చరణ్

- వాయనాడ్ లో ప్రకృతి బీభత్సం
- కొండచరియలు విరిగిపడి 300 మందికి పైగా మృతి
- 200 మంది ఆచూకీ తెలియని వైనం
- చలించినపోయిన చిరంజీవి, రామ్ చరణ్
- రూ.1 కోటి విరాళం ప్రకటన

పెన్ పవర్ డెస్క్:టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, ఆయన తనయుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తమ మంచి మనసును మరోసారి చాటుకు న్నారు. వాయనాడ్ బాధితులకు రూ.1 కోటి విరాళం ప్రకటించారు. కేరళలోని వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

వివరాలు 2లో..



# చిన్నప్పుడే ఆత్మీయులను కోల్పోతే వేగంగా వృద్ధాప్యం!

- కొలంబియా యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడి
- ఆత్మీయులను కోల్పోవడానికి, వృద్ధాప్యం వేగవంతం కావడానికి మధ్య సంబంధం ఉన్నట్టు గుర్తింపు
- చిన్నతనంలోనే ఆత్మీయులను కోల్పోయిన వారిలో మానసిక, అనారోగ్య సమస్యలు వస్తాయన్న అధ్యయనం



ఆత్మీయులను కోల్పోయిన వారు వేగంగా వృద్ధులు అవుతున్నట్టు కొలంబియా యూనివర్సిటీ పరిశోధనలో తేలింది. తల్లిదండ్రులు, భార్య, భర్త, తోబుట్టువులు, పిల్లలను కోల్పోయిన వారు, అటువంటి ఘటనలు ఎదుర్కోని వారి మధ్య వృద్ధాప్యం ఏ విధంగా వస్తుందన్న విషయాన్ని అధ్యయనం చేశారు. ఈ క్రమంలో ఆత్మీయులను కోల్పోయినవారు వేగంగా వృద్ధులు అవుతున్నట్టు గుర్తించారు. బాల్యం నుంచి పెద్దలు అయ్యే వరకు ఆత్మీయులను కోల్పోవడానికి, జీవ సంబంధిత వృద్ధాప్యం వేగవంతం కావడానికి మధ్య బలమైన సంబంధం ఉన్నట్టు పరిశోధనలో వెల్లడైంది.

ఆత్మీయులను కోల్పోవడానికి, జీవితాంతం ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడానికి మధ్య సంబంధం ఉందని పరిశోధకులు తేల్చారు. ఎక్కువమంది ఆత్మీయులను కోల్పోయిన వారిలో వృద్ధాప్యం వేగంగా వచ్చినట్టు గుర్తించారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన వారు ఆ బాధను జీవితాంతం అనుభవిస్తారని, ఇది మానసిక సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, అకాల మరణాలకు దారితీసే అవకాశం ఉందని అధ్యయనం వివరించింది. బాల్యం, కౌమార దశల్లో ఇలాంటి ఘటనలు జరిగితే ఆ ప్రభావం తీవ్రంగా ఉంటుందని తెలిపింది.

## గచ్చిబౌలిలో రోడ్డు ప్రమాదం... ఇద్దరు ఏపీ యువకుల మృతి

- కొత్తగూడ ఫ్లైఓవర్ వద్ద దుర్ఘటన
- వేగంగా వచ్చి రెయిలింగ్ ను ఢీకొట్టిన బైకు
- ఫ్లైఓవర్ పైనుంచి కిందపడిపోయిన వైనం
- మృతులు గుంటూరు జిల్లాకు చెందిన రోహిత్, బాలప్రసన్నగా గుర్తింపు



హైదరాబాదులోని గచ్చిబౌలిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏపీకి చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. కొత్తగూడ ఫ్లైఓవర్ వద్ద ఈ రోడ్డు ప్రమాదం సంభవించింది. వేగంగా వచ్చిన బైకు ఫ్లైఓవర్ రెయిలింగ్ ను ఢీకొని పైనుంచి కిందపడిపోయింది. దాంతో ఆ యువకులు మృత్యువాత పడ్డారు. మృతులను గుంటూరు జిల్లాకు చెందిన రోహిత్, బాలప్రసన్నగా గుర్తించారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. రోహిత్, బాలప్రసన్న మరణవార్తతో వారి కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.

## నిద్రమత్తులో రాంగ్‌రూట్‌లోకి కారు.. ఢీకొట్టిన బస్సు.. ఏడుగురి దుర్మరణం

- ఉత్తరప్రదేశ్‌లోని లక్నో-ఆగ్రా జాతీయ రహదారిపై ఘటన
- ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు
- మరో 25 మందికి తీవ్రంగా గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం



ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. రాయ్‌బరేలీ నుంచి 60 మంది ప్రయాణికులతో బస్సు ఢిల్లీ వెళ్తుండగా లక్నో-ఆగ్రా జాతీయ రహదారిపై ఇటావా జిల్లాలోని ఉస్రహార్ ప్రాంతంలో గత రాత్రి జరిగిందీ ఘటన. వేగంగా వెళ్తున్న బస్సు రాంగ్‌రూట్‌లో వస్తున్న కారును ఢీకొట్టడమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు. లక్నో నుంచి ఢిల్లీ వైపు వెళ్తున్న కారు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకుని రాంగ్‌రూట్‌లోకి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. కారును ఢీకొట్టిన బస్సు బోల్తాకొట్టింది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## : కర్నూలు జిల్లాలో వైసీపీ నేత సుబ్బారాయుడు దారుణ హత్య


- మహానంది మండలంలోని సీతారామపురంలో ఘటన
- మృతుడు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణికి అనుచరుడు
- టీడీపీ నేతలే హత్య చేశారని సుబ్బారాయుడి భార్య ఆరోపణ



కర్నూలు జిల్లా మహానంది మండల పరిధిలోని సీతారామపురంలో వైసీపీ నేత సుబ్బారాయుడు దారుణ హత్యకు గురయ్యారు. దుండుగులు రాళ్లతో అత్యంత కిరాతకంగా కొట్టి చంపేశారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణికి సుబ్బారాయుడు సన్నిహిత అనుచరుడు.

ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెట్ ఏర్పాటు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే, గ్రామానికి చెందిన కొందరు టీడీపీ నాయకులే తన భర్తను హతమార్చారని సుబ్బారాయుడి భార్య ఆరోపిస్తున్నారు.

## ఆసక్తికర వీడియో పోస్టు చేసిన తెలంగాణ ఏసీబీ చీఫ్ సీవీ ఆనంద్



తెలంగాణ ఏసీబీ చీఫ్ సీవీ ఆనంద్ సోషల్ మీడియాలో పంచుకున్న ఓ వీడియో ఇప్పుడందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఓ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక కోతి కూడా టేబుల్ పై కూర్చుని ఫైళ్లు తిరగేస్తూ ఉండడం ఆ వీడియోలో చూడొచ్చు. తినడానికి అరటిపండు పెట్టినా, దాని జోలికి వెళ్లకుండా ఫైళ్లు పరిశీలిస్తూ ఆ కోతి యమా బిజీగా ఉండడం నెటిజన్లను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ వీడియోపై సీవీ ఆనంద్ సరదాగా వ్యాఖ్యానించారు. "అవినీతి అధికారులకు వల విసరడం, వారిని అరెస్ట్ చేయడం నుంచి కాస్త విరామం. ప్రలోభాలకు ఏమాత్రం లొంగని స్ట్రిక్ట్ ఆఫీసర్ రికార్డులను ఎలా తనిఖీ చేస్తున్నారో చూడండి" అంటూ ట్వీట్ చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## కరీంనగర్ జిల్లాలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్

- పహాణీకి రూ.10వేల లంచం డిమాండ్ చేసిన తహశీల్దార్
- ఒకసారి లంచం ఇచ్చి మరోసారి పట్టించిన రైతు
- రెవెన్యూ కార్యాలయాల్లో కొనసాగుతున్న అవినీతి



ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టాలని పాలకులు ఎంతగా ప్రయత్నిస్తున్నా కొందరు అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ప్రజలకు పనులు చేయాలంటే ఎంతో కొంత డిమాండ్ చేసి తీసుకుంటున్నారు. తెలంగాణలో మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. ఓ రైతు పహాణీ పత్రం కోసం వెళితే తహసీల్దార్ పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేసి అడ్డంగా దొరికిపోయాడు. కరీంనగర్ జిల్లా ఓదెల మండలం కొమిరె గ్రామానికి చెందిన కాదం తిరుపతి అనే రైతు ఇటీవల తాను కొనుగోలు చేసిన భూమిని తండ్రి మల్లయ్య పేరిట పట్టా చేసుకోవడానికి పలుమార్లు తహసీల్దార్ జాహేద్ పాషాను సంప్రదించాడు. ఆయన రూ. 50వేలు లంచం డిమాండ్ చేయడంతో మూడు దఫాలుగా ఆయన సహాయకుడు ధర్మేందర్‌కు లంచం ముట్టజెప్పాడు. అయినా పట్టా ఇవ్వకపోవడంతో ప్రజావాణికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో పట్టాదారు పాసుపుస్తకం వచ్చింది. అయితే బ్యాంక్ రుణం తీసుకునేందుకు గానూ పహాణీ నకలు అవసరం కావడంతో తిరుపతి మళ్లీ తహసీల్దార్ వద్దకు వెళ్లాడు. మరో రూ. పదివేలు లంచంగా ఇస్తేనే పహాణీ నకలు పత్రాలు ఇస్తానని చెప్పడంతో ఇక లంచం ఇవ్వలేని తిరుపతి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. నిన్న జుహేద్ పాషా డ్రైవర్ అంజద్ పాషా, సహాయకుడు దాసరి ధర్మేందర్‌కు రైతు లంచం ఇస్తుండగా, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వయనాడ్ విషాదం... వివాదాస్పదమైన శశిథరూర్ ట్వీట్

- వయనాడ్‌లో పర్యటించి బాధితులకు సామాగ్రి అందించిన కాంగ్రెస్ ఎంపీ
- ఇది తనకు 'మరుపురానిది' అంటూ ట్వీట్
- నెటిజన్ల విమర్శలతో వివరణ ఇచ్చిన శశిథరూర్



వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి వందలాదిమంది మృతి చెందగా, వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ చేసిన ట్వీట్ వివాదాస్పదమైంది. కొండచరియలు విరిగిన, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన శశిథరూర్ ఆ తర్వాత 'ఈ తన పర్యటన మరుపురానిది' అని పేర్కొనడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెటిజన్ల ఆగ్రహంతో ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. శశిథరూర్ శనివారం వయనాడ్‌లో పర్యటించారు. అక్కడ తనవంతుగా కొంత సామాగ్రిని బాధితులకు అందించారు. ఈ సందర్భంగా తన పర్యటనను మరుపురానిదిగా ఆయన పేర్కొన్నారు. నెటిజన్ల విమర్శలతో ఆయన వివరణ ఇచ్చారు. మెమోరబుల్ అంటూ తాను ఉపయోగించిన పదానికి ఉన్న అర్థాన్ని వివరించారు.

మెమోరబుల్

అంటే గుర్తుంచుకోదగిన... గుర్తుండిపోయే సంఘటనను మెమోరబుల్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. ఆయా ఘటనలకు ఉన్న ప్రత్యేకత లేదా అవి మరిచిపోలేని జ్ఞాపకాలను మిగిల్చినప్పుడు ఆ పదాన్ని ఉపయోగిస్తారన్నారు. పరోక్షంగా వయనాడ్ వరదలు బాధాకరమైన జ్ఞాపకాలను మిగిల్చినట్లు పేర్కొన్నారు.

## వాయనాడ్ బాధితులకు విరాళం ప్రకటించిన అల్లు అర్జున్





కేరళలోని వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో వందలాది మంది మృతి చెందడం పట్ల టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చలించిపోయారు. వాయనాడ్ లో ప్రకృతి విలయం పట్ల తాను తీవ్ర విచారానికి గురైనట్టు వెల్లడించారు. కేరళ ప్రజలు తనను ఎల్లప్పుడూ ప్రేమిస్తుంటారని, అలాంటి ప్రాంతంలో ఈ విపత్తు సంభవించడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ క్రమంలో వాయనాడ్ సహాయక చర్యల కోసం కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల విరాళం ప్రకటిస్తున్నట్టు అల్లు అర్జున్ వెల్లడించారు. కేరళ ప్రజల భద్రత కోసం, ఈ కష్టకాలంలో వారు ధైర్యం పుంజుకోవాలని ప్రార్థిస్తున్నట్టు ట్వీట్ చేశారు.

## విశాఖలో ప్లాట్‌ఫాంపై ఆగి ఉన్న రైలులో చెలరేగిన మంటలు.



విశాఖపట్టణం రైల్వే స్టేషన్‌లో ఆగివున్న ఎక్స్‌ప్రెస్ రైలులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మూడు ఏసీ బోగీలు దగ్ధమయ్యాయి. చత్తీస్‌గఢ్ నుంచి విశాఖపట్టణం చేరుకున్న ఎక్స్‌ప్రెస్ రైలు (18517) నాలుగో నంబర్ ప్లాట్‌ఫాంపై ఆగి ఉన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ఘటన చోటుచేసుకున్నట్టు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బీ7 బోగీ పూర్తిగా దగ్ధం కాగా, బీ6, ఎం1 బోగీలు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఘటన సమయంలో రైలులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలు అదుపు చేశారు.

# గంభీర్ కోచ్ పదవిలో ఎక్కువకాలం ఉండడు: జోగిందర్ శర్మ

**ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన టీమిండియా మాజీ పేసర్ జోగిందర్ శర్మ**

**గంభీర్ ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తి అంటూ వ్యాఖ్యలు**

**గంభీర్ నిర్ణయాలు జట్టులోని ఆటగాళ్లకు నచ్చకపోవచ్చని వెల్లడి**

**కోహ్లీని దృష్టిలో ఉంచుకుని ఈ వ్యాఖ్యలు చేయడంలేదని స్పష్టీకరణ**



టీమిండియా ప్రధాన కోచ్ గా గౌతమ్ గంభీర్ ఇటీవలే బాధ్యతలు చేపట్టాడు. గంభీర్ కోచ్ గా టీమిండియా శ్రీలంకపై టీ20 సిరీస్ నెగ్గింది. ప్రస్తుతం వన్డే సిరీస్ ఆడుతోంది. అయితే, టీమిండియా మాజీ పేసర్ జోగిందర్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ ఎక్కువకాలం టీమిండియా కోచ్ గా కొనసాగలేడని, పదవీకాలం పూర్తి కాకముందే తప్పుకునే అవకాశాలున్నాయని తెలిపాడు. గంభీర్ ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తి అని, జట్టులోని ఆటగాళ్లకు గంభీర్ నిర్ణయాలు నచ్చకపోవచ్చని అన్నాడు. ఈ విషయాన్ని తాను కోహ్లీని దృష్టిలో ఉంచుకుని చెప్పడంలేదని, ఇతర ఆటగాళ్లు కూడా గంభీర్ తో విభేదించే అవకాశం ఉందని జోగిందర్ శర్మ పేర్కొన్నాడు. "నాకు తెలిసినంత వరకు గంభీర్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడే వ్యక్తి. ఏదైనా మొహమాటం లేకుండా చెప్పేస్తాడు. పొగడ్తలతో ఆకట్టుకోవాలని చూసే రకం కాదు. గంభీర్ నిబద్ధత, నిజాయతీ కలిగిన వ్యక్తి. అందుకే కోచ్ గా ఎక్కువకాలం కొనసాడలేదని చెబుతున్నాను. అయితే, నేను ఈ మాటలు ఈర్ష్యతో చెప్పడంలేదు. ముక్కుసూటితనం గంభీర్ కు కలిసిరాకపోవచ్చని అనుకుంటున్నాను" అంటూ జోగిందర్ శర్మ వివరించాడు. 2007లో ధోనీ నాయకత్వంలో టీమిండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన వేళ... ఫైనల్లో పాకిస్థాన్ పై ఆఖరి ఓవర్ బౌలింగ్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది జోగిందర్ శర్మే. భారీ షాట్లు కొడుతున్న మిస్బాను ఓ స్లో డెలివరీతో జోగిందర్ శర్మ బుట్టలో వేశాడు. దాంతో పాకిస్థాన్ ఇన్నింగ్స్ కు తెరపడింది, టీమిండియా ప్రపంచ విజేతగా నిలిచింది. జోగిందర్ శర్మ ప్రస్తుతం హర్యానా పోలీస్ డిపార్ట్ మెంట్ లో డీఎస్పీగా కొనసాగుతున్నాడు.

# పారిస్ ఒలింపిక్స్‌లో నీ నుంచి పతకాన్ని దోచుకున్నారు!: బాక్సర్ నిశాంత్ ఓటమిపై నటుడు రణ్‌దీప్ హుడా

**అద్భుత ప్రతిభ కనబరిచిన భారత బాక్సర్ నిశాంత్ దేవ్**

**మెక్సికో బాక్సర్‌ను విజేతగా ప్రకటించడంపై జడ్జిలపై విమర్శలు**

**అసలు స్కోరింగ్ విధానం బాగాలేదని మాజీ ఛాంపియన్ విజేందర్ సింగ్ ఆగ్రహం**



పారిస్ ఒలింపిక్స్‌లో భారత బాక్సర్ నిశాంత్ దేవ్ అత్యుత్తమ ప్రదర్శన చేసినప్పటికీ నిరాశ ఎదురైంది. 71 కేజీల విభాగంలో క్వార్టర్ ఫైనల్‌లో మెక్సికో బాక్సర్ మార్కో వేర్దే చేతిలో 4-1 తేడాతో ఓడిపోయాడు. తొలి రౌండ్‌లో ఆధిక్యం ప్రదర్శించిన నిశాంత్ ఆ తర్వాత ప్రతి రౌండ్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు.కానీ తొలి రౌండ్ మినహా మిగతా రెండు రౌండ్లలో ప్రత్యర్థి గెలిచాడు. నిశాంత్ మంచి ప్రతిభ కనబరిచినప్పటికీ జడ్జిలు మాత్రం మెక్సికో బాక్సర్‌ను విజేతగా ప్రకటించడంపై విమర్శలు వచ్చాయి. నిశాంత్‌కు మద్దతుగా భారత మాజీ ఛాంపియన్ విజేందర్ సింగ్, బాలీవుడ్ నటుడు రణ్ దీప్ హుడా పోస్టులు పెట్టారు.అసలు స్కోరింగ్ విధానం ఎలా చేశారో అర్థం కావడం లేదని విజేందర్ సింగ్ ట్వీట్ చేశాడు. ఇది గొప్ప ఫైట్ అని, నిశాంత్ చాలా అద్భుతంగా పోరాడారని ప్రశంసించాడు. నిశాంత్ బాధపడకు అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఈ పోటీలో నిశాంత్ విజయం సాధించాడని, స్కోరింగ్ విధానం సరైనదేనా? అని రణ్ దీప్ హుడా ప్రశ్నించాడు. నీ నుంచి పతకాన్ని దోచుకున్నారు... కానీ నువ్వు మా మనసులను గెలిచావ్ నిశాంత్ అని ట్వీట్ చేశారు. ఇది చాలా బాధాకరమైన అంశమని, ఇలాంటివి చాలా జరిగాయని విమర్శించారు.

# పారిస్ ఒలింపిక్స్: సెమీఫైనల్లోకి దూసుకెళ్లిన భారత హాకీ జట్టు

**పారిస్ ఒలింపిక్స్ హాకీ ఈవెంట్ లో అదరగొట్టిన భారత్**

**బ్రిటన్ పై షూటౌట్ లో విజయం**

**నిర్ణీత సమయానికి స్కోరు 1-1తో సమం**

**షూటౌట్లో 4-2తో నెగ్గిన భారత్**



పారిస్ ఒలింపిక్స్ హాకీలో భారత పురుషుల జట్టు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో భారత్... బ్రిటన్ జట్టును ఓడించింది. ఈ మ్యాచ్ లో నిర్ణీత సమయానికి స్కోరు 1-1తో సమం కావడంతో విజేతను తేల్చేందుకు పెనాల్టీ షూటౌట్ నిర్వహించారు. పెనాల్టీ షూటౌట్ లో భారత్ 4-2తో విజయం సాధించి సెమీస్ లో ప్రవేశించింది. ఎప్పట్లాగానే ఈ మ్యాచ్ లోనూ భారత గోల్ కీపర్ శ్రీజేశ్ ప్రత్యర్థి జట్టు దాడులకు అడ్డుగోడలా నిలిచాడు. ముఖ్యంగా పెనాల్టీ షూటౌట్ లో బ్రిటన్ ఆశలపై నీళ్లు చల్లాడు. అంతకుముందు నిర్ణీత సమయంలో భారత్ తరఫున కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్, బ్రిటన్ తరఫున లీ మోర్టన్ గోల్ చేశారు. ఫామ్ లో ఉన్న హర్మన్ ప్రీత్ సింగ్ కు పారిస్ ఒలింపిక్స్ లో ఇది ఏడో గోల్. ఇక పెనాల్టీ షూటౌట్ లో భారత్ తరఫున కెప్టెన్ హర్మన్ ప్రీత్, సుఖ్ జీత్, లలిత్, రాజ్ కుమార్ గోల్ సాధించారు. బ్రిటన్ జట్టులో జేమ్స్ అల్బరీ, వాలెస్ స్కోర్ చేశారు.

# ఆయన పక్కన శ్రీలీల.. సూటవుతుందా?



**నేహా మాలిక్ బ్లూ మినీ డ్రెస్‌లో మెరిసింది**



తెలుగులో కెరటంలా ఎగసి.. కింద పడింది శ్రీలీల. 'పెళ్ళిసందడి' లాంటి చిన్న సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయినప్పటికీ ఆ సినిమా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టి పెద్ద పెద్ద చిత్రాల్లో అవకాశాలు తెచ్చిపెట్టింది. రెండో చిత్రం 'ధమాకా' బ్లాక్‌బస్టర్ కావడంతో ఆమె రేంజే మారిపోయింది. ఏకంగా మహేష్ బాబుతో 'గుంటూరు కారం' చేసే అవకాశం దక్కించుకుంది. కానీ ఈ చిత్రంలో శ్రీలీల పాత్ర, నటన తేలిపోయాయి. సినిమా కూడా సరిగా ఆడలేదు. అంతకంటే ముందు స్కంద, ఆదికేశవ, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ లాంటి డిజాస్టర్లు ఖాతాలో వేసుకుంది శ్రీలీల. చూడ్డానికి క్యూట్‌గా అనిపించినా.. తాను పోషించే పాత్రలకు తగ్గ వెయిట్ తీసుకురాలేకపోవడం, హీరోల పక్కన మరీ చిన్నపిల్లలా అనిపిస్తుండటం, వాయిస్ కూడా మైనస్ కావడంతో శ్రీలీల పట్ల ప్రేక్షకుల్లో క్రమంగా నెగెటివిటీ వచ్చేసింది.

దీంతో ఒక్కసారిగా శ్రీలీల ఊపు తగ్గిపోయింది. మధ్యలో ఆగిపోయిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మినహా తెలుగులో ఆమెకు ఛాన్సులు లేవు. ఇలాంటి టైంలో ఆమెకు తమిళంలో ఓ బంపరాఫర్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. తమిళ టాప్ స్టార్లలో ఒకడైన అజిత్ కుమార్ సరసన శ్రీలీల నటించబోతోందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం 'విడా ముయర్చి' అనే యాక్షన్ మూవీ చేస్తున్న అజిత్.. దీని తర్వాత తన వీరాభిమాని అయిన ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఓ మూవీ ఓకే చేశాడు. అందులో శ్రీలీలను కథానాయికగా కన్సిడర్ చేస్తున్నారట. ఐతే మహేష్ బాబు పక్కనే శ్రీలీల చిన్న పిల్లలా కనిపించింది. అలాంటిది అజిత్ పక్కన అంటే ఆమెను చూడలేమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అజిత్ తెల్ల జుట్టుతో, భారీ అవతారంతో సినిమాలు చేసేస్తుంటాడు. ఆయన పక్కన అనుభవం ఉన్న హీరోయిన్లే సూట్ కాని పరిస్థితి. అలాంటిది శ్రీలీల జోడీగా నటిస్తే మరీ ఎబ్బెట్టుగా ఉంటుందేమో.



**రకుల్ ప్రీత్ సింగ్ అద్భుతమైన బ్లాక్ అండ్ వైట్ ఫ్యాషన్ వీక్ ఫోటోలు**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com